క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరించిన ఆర్డీఓ కార్యాలయం డీఏఓ


శ్రీనివాసరావు

కల్లూరు: కల్లూరు ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓగా కారుమంచి శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు బదిలీపై కల్లూరులో ఖాళీగా ఉన్న పోస్టులో నియమితులయ్యారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

సత్తుపల్లిటౌన్: పట్టణాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేస్తూ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డుల్లో సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. అన్ని వార్డులకు వార్డు ఆఫీసర్లను ప్రభుత్వం నియమించిందన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ తోట సుజలరాణి, కమిషనర్ కె.సుజాత, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, ఎస్‌కె.ఖాండ్‌పాషా, ఎండి.సలీమాఖాతూన్, ఎస్‌కె.నాగులమీరా, గుంద్రు రఘు, అనిల్, భవాని, పుష్పలత పాల్గొన్నారు.

మహార్యాలీని విజయవంతం చేయండి

కల్లూరు: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 3 గంటలకు కల్లూరు మండలంలో ప్రారంభమయ్యే మహార్యాలీని జయప్రదం చేయాలని కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం కల్లూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం 3 గంటలకు 2 వేల ద్విచక్ర వాహనాలతో ర్యాలీ హనుమాతండా వద్ద ప్రారంభమై చిన్నకోరుకొండి వరకు వుంటుందన్నారు.

అన్నదానం

మధిర: ఆత్కూరు ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రేగళ్ల సునీత తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ

ఎర్రుపాలెం: మండలంలోని ఇనగాలి పంచాయతీ కార్యాలయంలో సోమవారం మధిర ఆర్టీసీ డిపో సిబ్బంది షేక్ నాగుల్‌మీరా, చిన్నబాబు పలువురు దివ్యాంగులకు బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్టీసీ ఆధ్వర్యంలో నడుపుతున్న పల్లె వెలుగు, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో 50 శాతం రాయితీతో బస్ పాస్‌లు పొందిన దివ్యాంగులు ప్రయాణం చేయొచ్చన్నారు. సర్పంచ్ యరమల వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి చల్లా రాజ్యలక్ష్మి, దివ్యాంగుల కమిటీ మండలాధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

మధిర: మండలంలోని జిలుగుమాడు సమీపాన మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. మల్లవరానికి చెందిన రామారావు, నందిపాటి మురళి, రంజిత్ మోటార్ సైకిల్‌పై మధిర నుంచి వైరా వైపు వెళ్తున్నారు. ఈక్రమంలో బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడగా ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఎల్‌ఈడీ బల్బులు పంపిణీ

కల్లూరు/కల్లూరురూరల్: మండలంలో ప్రభుత్వ సబ్సిడీ పై ఎల్‌ఈడీ బల్బులు పంపిణీ కార్యక్రమాన్ని రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఎంపీడీఓ బి.రవికుమార్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈఓ సీహెచ్ కృష్ణారావు, ఎల్‌డీసీ శామ్యూల్, బుర్రి నరసింహారావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందించాలి

మధిర: మండలంలో పలు గ్రామాలకు వెంటనే తాగునీటిని సరఫరా చేయాలని బీజేపీ నాయకులు పెరుమాళ్లపల్లి విజయరాజు, చిలువేరు సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ వి.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ మండలాధ్యక్షులు గుండా చంద్రశేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, నాయకులు మర్సకట్ల స్వర్ణాకర్, కుంచం కృష్ణారావు, కనపర్తి ప్రకాష్, రామయోగేశ్వరరావు, మోహన్‌రావు తదితరులు ఉన్నారు.

నివాళి

మధిర: మండలంలోని నక్కలగరుబు గ్రామంలో నారిశెట్టి అంజయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ కోరారు. మంద సైదులు, వర్రాణపు మధు, నవీన్, సాయి, నాయుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పంట గొంతెండుతోంది..

- చెరువుల్లో తగ్గుతున్న నీటి నిల్వలు
- ఆందోళనలో రైతులు
- బోర్లలోనూ అదే పరిస్థితి..

వేంసూరు: కోటి ఆశలతో పంటల సాగు మొదలుపెట్టిన అన్నదాతకు ఆదిలో అష్టకష్టాలు ఎదురవుతున్నాయి. జూలైలో కురిసిన వర్షాలు తప్ప ఇప్పటి వరకు వర్షాలు లేకపోవడంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వేసవి కాలం తలపిస్తున్న ఎండలతో మెట్ట పంటలు వాడిపోతున్నాయి.

మండలంలో సాగు ఇలా..

వేంసూరు మండలంలో ప్రధానంగా సాగు చేస్తున్న పంట వరి దీనితో పత్తి, మిరప, మొక్కజొన్న, పెసర, మినప పంటలను ఖరీఫ్‌లో రైతులు సాగు చేస్తున్నారు. వరి పంట 27,500 ఎకరాల్లో, మొక్కజొన్న 180, పత్తి 950 ఎకరాలు, పెసర 38 ఎకరాలు, మినుము 18, మిర్చి 800 ఎకరాల్లో రైతులు పంటలు సాగవుతున్నట్లు అధికారిక అంచనా. అయితే, ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకునేందుకు రైతులు ఇబ్బంది పడుతున్నారు.

మోటార్లలో తగ్గిన నీళ్లు

వేంసూరు మండలంలో గతంలో వచ్చిన విధంగా ప్రస్తుతం నీరు రావడం లేదని రైతులు అంటున్నారు. మరికొన్ని రోజులు ఇలానే ఉంటే వరి పంటను సైతం కాపాడుకోలేమని రైతులు వాపోతున్నారు. బేతుపల్లి జలాలతో నిండన చెరువులో


వడబడిన పత్తి మొక్కలు చూపిస్తున్న రైతు

సైతం నీరు తగ్గి రైతులు సీరియల్ వారిగా పంటలకు నీరు పెడుతున్నారు. నాగర్జున సాగర్ పరిధిలోని ఆయకట్టుతో పాటు దుద్దెపూడి, వెంకటపురం, కందుకూరు, మర్లపాడు, భరణిపాడు గ్రామాల్లో వరి పొలాలు సైతం నేరలుబారిన పరిస్థితి నెలకొంది,


నెర్రబారిన వరిపొలం

అష్టకష్టాలు పడుతున్నాం



సాగులో ఉన్న పత్తి పంటను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నాం. ప్రతి ఏడాది ఆగస్టు నెలాఖరుకు పూతకాయలతో ఉండే పత్తి ఈసారి మొక్క దశలోనే ఎదుగుదల లేకుండా ఉంది. బోరు నుంచి సైతం గతంలో వచ్చిన దానికన్నా తక్కువగా నీరు వస్తోంది. సాగర్ నీళ్లు రాకపోతే పంటలను కాపాడుకోలేం.

– బండి శ్రీనివాసరెడ్డి, కల్లూరుగూడెం

సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి..



మెట్ట పంటలను కాపాడుకునేందుకు రైతులు పోషకాలను పిచికారీ ద్వారా అందించాలి. 20 గ్రాముల యూరియాను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేస్తే ఆకుల ద్వారా నత్రజని పీల్చుకుని 15 రోజుల పాటు మొక్క నీటి ఎద్దడిని తట్టుకుంటుంది. అలాగే, డీఏపీ కూడా పిచికారీ చేస్తే మెట్ట పంటలకు మేలు జరుగుతుందని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

– రాంమోహన్, వ్యవసాయాధికారి, వేంసూరు

ఎరువులు అందుబాటులో ఉంచాలి

ఏన్కూరు: రైతులకు ఎరువుల అందుబాటులో ఉంచాలని వైరా ఏడీఏ బాబురావు కోరారు. స్థానిక రైతువేదికలో మంగళవారం డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో రైతులు పత్తి, మిర్చి పంటలు సాగు చేయడం వలన వారికి కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. యూరియా వినియోగం, నానో యూరియ వినియోగించే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సొసైటీ, రైతు సేవా కేంద్రాల నందు యూరియా అందుబాటులో ఉన్నాయన్నారు. పత్తి, వరిసాగులో రైతులకు చేతిలో ఉండవలసి క్రాప్ దర్పణం ఆప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి నర్సింహరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏడీఏ బాబురావు

ఓటరుగా నమోదు చేసుకోవాలి


మాట్లాడుతున్న ఆర్డీఓ అశోక్ చక్రవర్తి

సత్తుపల్లిరూరల్: 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కల్లూరు ఆర్డీఓ ఎస్.అశోక్‌చక్రవర్తి అన్నారు. స్థానిక మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం మిస్ట్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆర్డీఓ అధ్యక్షతన కళాశాల విద్యార్థులకు ఓటరు నమోదు, ఓటు యొక్క ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. తెలిపారు. ఈ సందర్భంగా అశోక్‌చక్రవర్తి మాట్లాడుతూ... కళాశాలలో వివిధ విభాగాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఓటరు నమోదు, ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.యోగీశ్వర్‌రావు, ఎంపీడీఓ బి.జయరామ్, ఆర్ఐ జి.నరేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ, ఇంజనీరింగ్ డీన్ జాకీర్ హుస్సేన్, డిప్లమో డీన్ ఎం.వి.రామచంద్రరావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీలో కష్టపడితే గుర్తింపు

సత్తుపల్లి: తన జీవితం కాంగ్రెస్ పార్టీ కోసమే అని, పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం బూత్‌లెవల్ కార్యకర్తల సమావేశంలో కరపత్రాలు, పోస్ట కార్డులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గవర్నర్ తమిళిసైకు రెడ్‌కార్పెట్ పరిచి సచివాలయానికి ఆహ్వానించి అతిథి మర్యాదలు చేయడంలో చీకటి ఒప్పందం బయట పడిందన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు శివవేణు, కొర్రపాటి సాల్మన్‌రాజు, పెద్దబోయిన దుర్గాప్రసాద్, కొండూరు కిరణ్, గోళ్ల అప్పారావు, హాళావత్ వెంకటేశ్వరరావు, కృష్ణకుమారి, కాలం కృష్ణ, ఎండి మున్వర్ హుస్సేన్, పొదిలి శ్రీనివాసరావు, రాయల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజల్లో కాంగ్రెస్‌కు ఆదరణ..

కారేపల్లి: వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ ఎవరికిచ్చిన పార్టీ గెలుపునకే పనిచేస్తామని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరిగిందని టీపీసీసీ సభ్యులు దారావత్ రామ్మూర్తినాయక్ అన్నారు. మంగళవారం కారేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకుంటూ పార్టీ చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కారేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... దళితబంధు పథకాలను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రూ.3లక్షల కమీషన్లకు అమ్ముకున్నారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ధారావత్ భద్రునాయక్, ఓంప్రకాశ్‌బూబ్, గడ్డం వెంకటేశ్వర్లు, గోపాల్‌నాయక్, వీరన్న పాల్గొన్నారు.


సత్తుపల్లి: పత్రాలను ఆవిష్కరిస్తున్న సంభాని

మేనిఫెస్టోపై ప్రచారం

తల్లాడ: తల్లాడ మండలంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పలు గ్రామాల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. నాయకులు భూక్యా శివకుమార్ నాయక్, అయిలూరి కోటారెడ్డి, తోటకూరి శేషగిరి, శీలం శ్రీనివాసరెడ్డి, వడ్డే రామారావు, కేవీ, పొన్నం కృష్ణయ్య, కేవీ, తూము నరసింహారావు, మాగంటి బలరాం, రేగళ్ల నరసింహారావు, సత్తెనపల్లి వేలాద్రి పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన పెయింటర చీకట్లగోపినాథ్ సతీమణి చీకట్ల సత్యవతి అనారోగ్యంతో మృతిచెందగా ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు ఖమ్మం నేత్ర నిధికి నేత్రదానం చేశారు. ఆమె మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, ఎండి.కమల్‌పాషా, బత్తుల భరత్ ఉన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం


ఎర్రుపాలెం: క్రీడా సామగ్రిని అందజేస్తున్న సర్పంచ్


బోనకల్‌లో..

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు గ్రామంలో మంగళవారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎన్‌ఆర్ఐ లక్కిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి రూ.17వేల విలువైన వితరణ చేసిన క్రీడా సామాగ్రిని క్రీడాకారులకు సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ, ఎంపీటీసీ కుడుమల మల్లిఖార్జున్‌రెడ్డి అందజేశారు. ఎస్ఎంసీ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, సుబాని, జమలయ్య, రాంబాబు, సాయిరెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

బోనకల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాచంద్ క్రీడా ప్రస్థానం గురించి కోచ్ అవిరేశి లింగయ్య వివరించారు.

సహకార సంఘానికి ఎన్నిక

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల సహకార సంఘం అధ్యక్షుడు కొంగర వెంకటనారాయణ రాజీనామ చేయడంతో సొసైటీకి ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఎలక్షన్ ఆఫీసర్ ఏ.నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం సొసైటీ డైరెక్టర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణ గురువారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఉంటుందని అదే రోజు పరిశీలన పూర్తవుతుందని అదే రోజున నామిపేషన్ల ఉపసంహరణ 12 గంటల నుంచి 2 గంటల వరకు ఉంటుందన్నారు. సహకార సంఘానికి 1 కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలైతే ఎన్నిక నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ఉమామహేశ్వరావు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

చట్ట సభల్లో అవకాశాలు కల్పించాలి

కల్లూరు: క్రైస్తవులకు చట్ట సభలల్లో అవకాశాలు కల్పించాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు, బిషప్ ఎండీ సుదర్శనం ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కల్లూరు ఎన్ఎస్‌పీలో యూఈఎం చర్చిలో బైబిల్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు క్రైస్తవులకు చట్ట సభలల్లో ఎమ్మెల్యేగా, ఎంపీగా మాట్లాడే అవకాశం కల్పించలేదని, ఈ సారి తప్పకుండా అవకాశం కల్పించాలని కోరారు. టీపీసీసీ మండల అధ్యక్షులు వేణుబాబు, కల్లూరు డివిజన్ మహిళా అధ్యక్షురాలు కవిత, పాస్టర్లు ఎర్రా లక్ష్మణరావు, సుధాకర్ పాల్గొన్నారు.

కళాశాలకు బెంచీల వితరణ


యాజమాన్యాన్ని సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

కారేపల్లి: మాధారం డోలమైట్ మైన్స్ సీఎస్ఆర్ నిధులు రూ.3.5లక్షలతో 60 బెంచీలను కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డోమైట్ మైన్ యాజమాన్యాన్ని ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం, సర్పంచ్ ఆదెర్ల స్రవంతిల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డోలమైట్ మైన్స్ జీఎం శివకుమార్, హెచ్‌ఆర్ స్పెషల్ ఆఫీసర్ చిట్టిరాజు, అకాడమీ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ జాతీయ బాధ్యులు అశోక్ కుమార్, అధ్యాపకులు దుర్గా ప్రసాద్, జయప్రకాశ్, మోహన్, వనిత, పార్థసారధి, లక్ష్మీనారాయణ, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాకు ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు..

కారేపల్లి: కారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి బీజేపీ గోవా రాష్ట్ర ఎమ్మెల్యే కేధార్ నాయక్ ఆధ్వర్యంలో ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లతో పాటు, విద్యార్థినులకు శానిటరీ నాప్‌కిన్స్‌లను బీజేపీ నాయకులు వితరణగా అందజేశారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోపూరి నాగేశ్వరరావు, తురక నారాయణ, సింగరేణి మండలాధ్యక్షులు ధనసరి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి కల్తి రాంప్రసాద్, భూక్యా సుజాత, తురక అనిల్, విజయ తదితరులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న పొంగులేటి

వైరారూరల్: మండలంలోని కేజీ సిరిపురం గ్రామంలో క్రైస్తవ సంఘం చర్చి నిర్మాణం కొరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రచార కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో సిరిపురం గ్రామస్తులకు రూ. 20 వేలు విరాళంగా అందజేశారు. మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, విజయబాయి, సాగినేని నాగేశ్వరరావు, సంఘం సభ్యులు తడికమళ్ల రవికుమార్, రజిని, సుగుణమ్మ, యశోద పాల్గొన్నారు.

సాయిస్ఫూర్తి విద్యార్థులకు పతకాలు


కరాటేలో పతకాలు సాధించిన విద్యార్థులు

సత్తుపల్లిరూరల్: ముంబయిలో నిర్వహించిన ఆలిండియా కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో సాయిస్ఫూర్తి డీఏవీ స్కూల్ విద్యార్థులు పతకాలు సాధించారు. ఈ నెల 27న హీరో సుమన్ తల్వార్‌కప్–2023 ముంబాయ్, పునకోషి షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అసోయేషన్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో బాలికల కట విభాగంలో ఐ.రిషి ప్రమీల స్వర్ణ పతకాన్ని, బాలుర విభాగంలో డి.సాయి విగణేష్, సిహెచ్ విష్ణుహర్ష స్వర్ణం, బి.యశ్వంత్, పి.మోహిత్‌సాయి రజితం, బి.అభిరామ్ కాంస్య పతకాలను సాధించారు.

లిటరరీ కాన్ క్లేవ్ పోటీల్లో..

సాయిస్ఫూర్తి డీఏవీ విద్యార్థులు డీఏవీ సౌత్ జోన్ సీ,డీ వారిచే నిర్వహించిన లిటరరీ కాన్‌క్లెవ్ పోటీలలో క్లస్టర్ విభాగంలో విద్యార్థులు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ టి.శేషసాయిశ్రీ తెలిపారు. ఈ మేరకు పతకాలు సాధించిన విద్యార్థులను, కరాటే మాస్టర్ ఆర్.బాలకృష్ణను కళాశాల అధినేత బండా పార్థసారథిరెడ్డి, రీజనల్ ఆఫీసర్ వివిఎస్ఎస్‌కె శేషాద్రి, స్కూల్ చైర్మన్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, కళాశాల ఎల్ఎంసీ మెంబర్ డాక్టర్ సిహెచ్ విజయ్‌కుమార్ అభినందనలు తెలిపారు.

అభివృద్ధిపై కరపత్రాల పంపిణీ


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సత్తుపల్లిటౌన్: రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను మళ్లీ గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సత్తుపల్లి మున్సిపాల్టీలో బీఆర్‌ఎస్ పార్టీ ఏర్పడిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.రఫీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, వనమా వాసు, అంకమరాజు, వల్లభనేని పవన్, రాము, శ్రీను, మధు, నర్సింహారావు పాల్గొన్నారు.

‘ఆశా’ల సమస్యలు పరిష్కరించాలి



వైరా: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తలు


మధిర: భట్టికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మధిర: ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ మంగళవారం మధిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ... ఆశా కార్యకర్తల పారితోషికం రూ.18 వేలు ఇచ్చేవిధంగా కృషి చేయాలన్నారు. అనంతరం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మానవహారంతో నిరసన తెలిపారు. నాయకులునరసింహారావు పాల్గొన్నారు.

వైరా: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆశా కార్యకర్తలు ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. అంతకు ముందు భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు అనుమోలు రామారావు, బాజోజు రమణ, ఏర్పుల రాములు, ఆశా కార్యకర్తలు శైలజ, అనురాద, సాయిబీ, ప్రశాంతి, నీలిమ, నాగమణి, కాంతి, కృష్ణవేణి, జ్యోతి, రేణుక, రజిని, కోటేశ్వరి, మంగ పాల్గొన్నారు.

నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు


పుల్లమ్మను సన్మానిస్తున్న నాగేశ్వరరావు

మధిర: మరణానంతర నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు నింపొచ్చని ఆధ్యాత్మిక గురువు బ్రదర్ ఎం.మోషే, రిటైర్డ్ ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరరావు తెలిపారు. మధిర పట్టణానికి చెందిన లంకా కొండయ్య నివాసంలో మంగళవారం జరిగిన ఆధ్యాత్మిక వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్రదాన సంబంధిత అపోహలు, అనుమానాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో పీజీ ఎంట్రెన్స్‌లో 66వ ర్యాంకు సాధించిన అంబారుపేట గ్రామ నిరుపేద విద్యార్థిని కోట పుల్లమ్మను ఘనంగా సన్మానించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు విక్టర్ పాల్, యోహాన్, బాలరాజు, మస్తాన్ వలి, డేవిడ్, నాగమణి, మురళి తదితరులు పాల్గొన్నారు.

వాగ్దానాలు విస్మరించారు..

సత్తుపల్లిటౌన్: భవన నిర్మాణ కార్మికులకు కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అసెంబ్లీ సాక్షిగా చేసిన వాగ్దానాలను విస్మరించారని, వీటిని అమలుకు సెప్టెంబర్ 5న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లి పుల్లారావు డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో మంగళవారం చలో హైద్రాబాద్ పోస్టర్లను ఆవిష్కరించారు. హైద్రాబాద్ లేబర్ కమిషన్ కార్యాలయం వద్ద సెప్టెంబర్ 5న జరిగే ముట్టడి కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలికపోగు సర్వేశ్వరరావు, ఆనందరావు, భద్రమ్మ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగలక్ష్మి, మహేష్, చంద్రశేఖర్, రాధ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కొణిజర్ల: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహసీల్దార్ యర్రయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండలాధ్యక్షుడు తాతా సుధాకర్‌రావు మాట్లాడుతూ... బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, సురేష్, ముత్తయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషపై మక్కువ ఉండాలి

విద్యార్థి దశనుంచే మాతృభాష తెలుగుపై మక్కువ పెంచుకోవాలని పలువురు అన్నారు. భాషా పితామహుడు గిడుగురామ్మూర్తి జయంతి సందర్భంగా నిర్వహించే తెలుగుభాషా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. గిడుగురామ్మూర్తికి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లి: విద్యార్థులకు పుస్తకాల పంపిణీ..


వైరారూరల్: బహుమతులు అందజేత..


తల్లాడ: ఉపాధ్యాయులకు సన్మానం